బీఆర్ఎస్ పర్సాయపల్లి గ్రామశాఖ అధ్యక్షుడి ఎన్నిక



గ్రామశాఖ అధ్యక్షుడు వెంకన్నను సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

అర్వపల్లి, ఏప్రిల్ 10: మండల పరిధిలోని పర్సాయపల్లి బీఆర్ఎస్ గ్రామశాఖ నూతన అధ్యక్షుడిగా మిర్యాల వెంకన్నను గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన అధ్యక్షుడితో పాటు గ్రామశాఖ నాయకులు తిరుమలగిరిలోని క్యాంపు కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు మొరిశెట్టి ఉపేందర్, కొప్పుల భరత్‌రెడ్డి, మండల మాజీ గ్రంథాలయ చైర్మన్ పి.యుగంధర్, మాజీ ఎంపీటీసీలు బొడ్డు భద్రమ్మ, తోట కృష్ణ, కళ నరసయ్య, అంకిరెడ్డి లింగయ్య, మండల నాయకులు సురేశ్, తొట్టె లింగయ్య, బీఆర్ఎస్ గ్రామపార్టీ ఉపాధ్యక్షులు బానోతు శ్రీను, కేసారపు వెంకన్న, మాజీ వార్డు మెంబర్లు పుప్పాల ప్రభాకర్, బానోతు సైదులు, కొప్పు శారద, కృష్ణ, శివరాత్రి రేణుక, కృష్ణ, పంది ప్రియాంక, సుధాకర్ పాల్గొన్నారు.

విక్రమ్‌రెడ్డి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ పరామర్శ

తుంగతుర్తి: మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దాయం విక్రమ్‌రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ గురువారం విక్రమ్‌రెడ్డి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. విక్రమ్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జడ్పీ మాజీ చైర్పర్సన్ గుజ్జ దీపిక, యుగంధర్‌రావు, తాటికొండ సీతయ్య, గుండగాని రాములుగౌడ్, రఘు నందన్‌రెడ్డి, కలెట్లపల్లి ఉప్పలయ్య, మున్న, పుల్లయ్యయాదవ్, తునికి సాయిలు, కొమ్మినేని సతీశ్, దేశబోయిన హరీశ్, రమేశ్, సాయికిరణ్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ రజతోత్సవ సభ పోస్టర్ ఆవిష్కరణ

పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఒంటెద్దు నరసింహారెడ్డి, నాయకులు

మేళ్లచెర్వు, ఏప్రిల్ 10: వరంగల్‌లో ఈ నెల 27న జరిగే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ హుజూర్‌నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం మేళ్లచెర్వులో నాయకులతో కలిసి రజతోత్సవ సభ పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, బీఆర్ఎస్ మేళ్లచెర్వు మండలాధ్యక్షుడు సూరిశెట్టి బసవయ్య, నాయకులు బచ్చు శ్రీనివాసరెడ్డి, నగేశ్ రాథోడ్, బెల్లంకొండ అమర్‌గౌడ్, కూనరెడ్డి శ్రీనివాసరెడ్డి, షేక్ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

రజతోత్సవ సభను జయప్రదం చేయాలి

● బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు మల్లయ్య

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మున్న మల్లయ్య

నూతనకల్, ఏప్రిల్ 10: వరంగల్‌లో ఈ నెల 27వ తేదీన నిర్వహించనున్న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండలాధ్యక్షుడు మున్న మల్లయ్య పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సభకు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి బత్తుల సాయిల్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ గాడ్డుల లింగరాజు, బత్తుల విద్యాసాగర్, మొగుళ్ల వెంకన్న, మూరగుండ్ల సైదులు, బత్తుల విజయ్, ఉప్పుల వీరుయాదవ్, వీరమల్ల యాదగిరి, సంగినేని సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

గరిడేపల్లి, ఏప్రిల్ 10: మండల కేంద్రంలో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండలాధ్యక్షుడు గుగులోతు కృష్ణనాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి బీఆర్ఎస్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నర్సింహారెడ్డి హాజరు కానున్నారని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు.

13న ఉచిత కంటి వైద్య శిబిరం

కోదాడ, ఏప్రిల్ 10: తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 13న కోదాడ బస్టాండ్ ఎదురుగా గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్న మెగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యోగులు, పెన్షనర్ల కుటుంబ సభ్యులు హెల్త్ కార్డుతో రావాలని సూచించారు. హైదరాబాద్‌కు చెందిన మెడివిజన్ కంటి ఆసుపత్రి వైద్యులు పరీక్షలు నిర్వహిస్తారని చెప్పారు. శస్త్ర చికిత్స అవసరమైన వారికి హైదరాబాద్‌లో అదే రోజు చికిత్స చేయించి ఉచితంగా వాహనం ద్వారా స్వస్థలాలకు పంపించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని జిల్లావ్యాప్తంగా ఉన్న ఉద్యోగులు, పెన్షనర్లు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

'సీపీఐ మహాసభను జయప్రదం చేయాలి'

చిలుకూరు, ఏప్రిల్ 10: చిలుకూరులోని సీపీఐ భవన్‌లో ఈ నెల 29వ తేదీన జరిగే సీపీఐ చిలుకూరు మండల మహాసభలో పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు కోరారు. మండల కేంద్రంలోని సీపీఐ భవన్‌లో గురువారం నిర్వహించిన ఆ పార్టీ మండల కౌన్సిల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మహాసభకు కొత్తగూడెం ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంతో పాటు పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొంటారని తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మండల కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు, నాయకులు సాహెబ్‌అలీ, ఆంజనేయులు, దొడ్డా వెంకటయ్య, చేపూరి కొండలు, తాళ్లూరి మల్లయ్య, ముక్కా లక్ష్మీనారాయణ, అలివేలు, రవి, తదితరులు పాల్గొన్నారు.

జీతం కోసం పాఠశాల ఎదుట నిరసన

సూర్యాపేట అర్బన్, ఏప్రిల్ 10: జీతం కోసం ఓ ప్రైవేట్ ఉపాధ్యాయుడు పాఠశాల ఎదుట నిరసన తెలిపిన ఘటన జిల్లా కేంద్రంలో గురువారం చోటుచేసుకుంది. ఉపాధ్యాయుడు ఆదిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. జిల్లా కేంద్రంలోని ఎస్ఎల్‌కే ప్రైవేట్ పాఠశాలలో ఆదిరెడ్డి గత జూన్ నెలలో ఆంగ్ల ఉపాధ్యాయుడిగా జాయిన్ అయ్యారు. జీతాలు సరిగా ఇవ్వడం లేదని గత నెల 24న ఉద్యోగం మానేశారు. అయితే, ఫిబ్రవరి నెలతో పాటు మార్చి 24 వరకు చేసిన పనికి జీతం ఇవ్వకుండా యాజమాన్యం ఇబ్బందులకు గురి చేస్తుందని ఆరోపించారు. గతంలో అనేక పర్యాయాలు పాఠశాలకు వచ్చి జీతం కోసం అడిగినా రేపు, మాపు అంటూ చెప్పారని తెలిపారు. గత్యంతరం లేక పాఠశాల ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తున్నానని ఆదిరెడ్డి చెప్పారు. ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి జీతం ఇవ్వాలని, లేనిపక్షంలో నిరసన కొనసాగిస్తానని చెప్పారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

నడిగూడెం, ఏప్రిల్ 10: మండల కేంద్రంలోని కేజీబీవీ విద్యార్థినులకు సిరి ఫౌండేషన్ చైర్మన్ మొలుగూరి గోపి ప్రకృతి వ్యవసాయంపై గురువారం అవగాహన కల్పించారు. మనతో పాటు భవిష్యత్ తరాల ఆరోగ్యాలు బాగుండాలంటే ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేయాలని కోరారు. రసాయనాలతో పంటలు సాగు చేస్తే నేల సారం తగ్గిపోతుందని తెలిపారు. దీంతో పాటు అనేక రకాల వ్యాధులు వస్తున్నాయని పేర్కొన్నారు. నేలను సహజసిద్ధ పద్ధతులతో రక్షించుకోవాలని కోరారు. కార్యక్రమంలో కేజీబీవీ ప్రత్యేక అధికారి వెంకటరమణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాజీవ్ యువ వికాసంతో యువతకు స్వయం ఉపాధి

● కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

ఎంపీడీఓ కార్యాలయంలో అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సూర్యాపేట రూరల్, ఏప్రిల్ 10: నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా ఆర్థిక సాయం అందించనుందని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. సూర్యాపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రాజీవ్ యువ వికాసం పథకానికి ఎన్ని దరఖాస్తులు వచ్చాయనే విషయాన్ని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు మండలంలో 1,600 మంది ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోగా 450 మంది మాత్రమే కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించారని ఎంపీడీఓ వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 2న లబ్ధిదారుల జాబితా ప్రకటించనున్నట్లు తెలిపారు. అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో ఇందిరమ్మ ఇంటి నమూనాను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ బాలకృష్ణ, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యుక్తధార పోర్టల్‌లో ఉపాధి పనులను గుర్తించాలి

సూర్యాపేట: యుక్తధార పోర్టల్ ద్వారా వాటర్ షెడ్ పద్ధతిలో ఉపాధి హామీ పనులను గుర్తించాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. జిల్లాలోని 23 మండలాల ఇంజినీరింగ్ కన్సల్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లకు యుక్తధార పోర్టల్‌పై డీఆర్‌డీఓ అప్పారావుతో కలిసి కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాటర్ షెడ్ పద్ధతిలో యుక్తధార పోర్టల్‌లో ఉపాధి హామీ పనులను ఎత్తు పల్లాల నుంచి దిగువ పల్లాల వరకు గుర్తించాల్సి ఉంటుందని తెలిపారు. పలువురు అధికారులు పాల్గొన్నారు.

'ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలి'

నాగారం: పసునూరులో బడిబాటలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

పాలకవీడు, ఏప్రిల్ 10: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈఓ కాటయ్య అన్నారు. మండలంలోని బొత్తలపాలెం గ్రామంలో బడిబాట కార్యక్రమాన్ని గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో హెచ్ఎం సత్యనారాయణరెడ్డి, శేఖర్ పాల్గొన్నారు.

నాగారం: మండలంలోని పసునూరు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు గురువారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం బత్తిని విష్ణుమూర్తి, ఉపాధ్యాయులు హరికిషన్, శివకుమార్, విజయలక్ష్మి, శోభారాణి, కళమ్మ, వెంకన్న, జిలాని, శ్రీదేవి, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం బింగి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి: జాజిరెడ్డిగూడెం గ్రామంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు గురువారం బడిబాట నిర్వహించారు. హెచ్ఎం బాలు, ఇందిరా పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ కుట్ర

● రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ వీరయ్య

సమావేశంలో మాట్లాడుతున్న వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య

కోదాడ టౌన్, ఏప్రిల్ 10: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్ర చేస్తుందని తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య ఆరోపించారు. కోదాడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్' కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాజ్యాంగాన్ని మార్చడం అంటే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల హక్కులను కాలరాయడమే అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం త్యాగాలు చేసిన మహానీయుల చరిత్రను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కోరారు. అనంతరం రాజ్యాంగ పరిరక్షణపై ప్రతిజ్ఞ చేయించారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మున్సిపల్ మాజీ చైర్పర్సన్ సామినేని ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

'ట్రైకార్ బిల్లులు విడుదల చేయాలి'

చివ్వెంల పోలీస్ స్టేషన్‌లో సేవాలాల్ సేన నాయకులు

చివ్వెంల, ఏప్రిల్ 10: పెండింగ్‌లోని ట్రైకార్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలని సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా నాగ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సేవాలాల్ సేన ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్‌లోని గిరిజన సంక్షేమ భవన్ ముట్టడికి పిలుపునివ్వగా.. మండలానికి చెందిన సేవాలాల్ సేన నాయకులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి స్థానిక స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా నాగునాయక్ మాట్లాడుతూ పెండింగ్‌లోని ట్రైకార్ బిల్లులు విడుదల చేయకుండా ముందస్తు అరెస్టులతో భయభ్రాంతులకు గురి చేయడం సరికాదని పేర్కొన్నారు. అరెస్టయిన వారిలో సేవాలాల్ సేన జిల్లా అధికార ప్రతినిధి ధరావత్ శివరాంనాయక్, రమేశ్‌నాయక్, అఖిల్‌నాయక్, రాయుడునాయక్, నగేశ్‌నాయక్ ఉన్నారు.

'మైనార్టీలకు రక్షణ కల్పించాలి'

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు దుర్గం ప్రభాకర్

సూర్యాపేట టౌన్, ఏప్రిల్ 10: మైనార్టీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రక్షణ కల్పించాలని తెలుగు రాష్ట్రాల సువార్త చర్చ్ కోఆర్డినేటర్ పాస్టర్ సీహెచ్.శ్యాంప్రసాద్, జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు బిషప్ దుర్గం ప్రభాకర్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని శాంతినగర్‌లో గురువారం ఏర్పాటు చేసిన పాస్టర్ల సమావేశంలో వారు మాట్లాడారు. దేశంలో రోజురోజుకూ మైనార్టీలపై దాడులు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.న్నారు. దాడులపై ప్రభుత్వాలు చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. దాడులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు చట్టాలు రూపొందించాలని అన్నారు. సమావేశంలో జలగం జేమ్స్, ఉటూకూరి రాజు, సీహెచ్.కిరణ్‌కుమార్, పంది మార్క్, బోడ లుకా, డి.జాన్‌ప్రకాశ్, చింత మనిషే, పి.వి.బోయాజ్, కొండేటి లాజర్, ఎం.రూబెన్ పాల్గొన్నారు.

ఎక్సైజ్ కానిస్టేబుల్‌కు అవార్డు

ప్రశంసాపత్రం అందుకుంటున్న కానిస్టేబుల్ ఆంజనేయులు

తుంగతుర్తి, ఏప్రిల్ 10: మండల కేంద్రంలోని ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్న రావుల ఆంజనేయులు గురువారం జిల్లా ప్రొహిబిషన్ అధికారి లక్ష్మణ్‌నాయక్ చేతుల మీదుగా అవార్డుతో పాటు ప్రశంసాపత్రం అందుకున్నారు. ఇటీవల బెల్లం నిల్వలు, నాటుసారా పట్టివేతలో చాకచక్యంగా పనిచేసినందుకు ఆయనను అధికారులు అభినందించి అవార్డు అందజేశారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ రజిత, సిబ్బంది పాల్గొన్నారు.

తుంగతుర్తి సీఐగా నరసింహారావు బాధ్యతలు

తుంగతుర్తి, ఏప్రిల్ 10: తుంగతుర్తి సీఐగా నరసింహారావు గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానని చెప్పారు.

రియల్ ఎస్టేట్ వ్యాపారి ఆత్మహత్య

చివ్వెంల, ఏప్రిల్ 10: అప్పుల బాధతో రియల్ ఎస్టేట్ వ్యాపారి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన సూర్యాపేట మున్సిపాలిటీ పరిధి కుడకుడ గ్రామంలోని భాగ్యనగర్‌లో చోటుచేసుకుంది. ఎస్ఐ మహేశ్వర్ వివరాల ప్రకారం రత్నావత్ రవి (41) అనే వ్యక్తి రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం అప్పులు తీసుకొచ్చాడు. ఇటీవల వ్యాపారం పడిపోవడంతో అప్పులు తీర్చే మార్గం లేక బుధవారం రాత్రి ఇంట్లో అందరూ నిద్రిస్తున్న సమయంలో ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తెల్లవారుజామున భార్య విజయలక్ష్మి లేచి చూసేసరికి రవి ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించాడు. విజయలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు. కాగా, రవికి ఇద్దరు కుమారులు ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

సూర్యాపేట టౌన్, ఏప్రిల్ 10: సూర్యాపేట టౌన్-1 పరిధిలో విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు పనులు చేపట్టనున్నందున శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ సురేశ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని గిరినగర్, హనుమాన్‌నగర్, శాంతినగర్, ఈనాడు కార్యాలయం ఎదురు ప్రాంతం, అయ్యప్పనగర్, జీవీవీ ఫంక్షన్ హాల్, జాకీర్ హుస్సేన్ నగర్, శ్రీరామ్‌నగర్, బాలాజీనగర్, దుర్గామాత సెంటర్, కుడకుడ రోడ్డు ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందన్నారు.

పాఠశాలకు బీరువా వితరణ

పాలకవీడు, ఏప్రిల్ 10: పాలకవీడు ఉన్నత పాఠశాల 1986-87 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు గురువారం ఆ పాఠశాలకు బీరువాను వితరణగా అందజేశారు. కార్యక్రమంలో ఎంఈఓ కాటయ్య, పూర్వ విద్యార్థులు, నేరేడుచర్ల మండల విద్యాధికారి పుటూరి సత్యనారాయణరెడ్డి, సజ్జాపురం మాజీ సర్పంచ్ ధనమూర్తి సత్యనారాయణ, చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కు పంపిణీ

నేరేడుచర్ల, ఏప్రిల్ 10: నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డుకు చెందిన కల్లూరి పద్మకు మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కును మున్సిపల్ మాజీ చైర్మన్ బచ్చల కూరి ప్రకాశ్, కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు నూకల సందీప్‌రెడ్డి గురువారం పంపిణీ చేశారు.

పాఠశాలలకు వంట పాత్రల పంపిణీ : ఎంఈఓ

తిరుమలగిరి, ఏప్రిల్ 10: ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని 21 ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మధ్యాహ్న భోజన వంట పాత్రలను పంపిణీ చేయనున్నట్లు ఎంఈఓ శాంతయ్య గురువారం విలేకరులకు తెలిపారు. తిరుమలగిరి ఎంఈఓ కార్యాలయంలో వంట పాత్రలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని చెప్పారు.

'కోదాడ చెరువు కట్టపై కంపచెట్లను తొలగిస్తాం'

కోదాడ, ఏప్రిల్ 10: కోదాడ చెరువు కట్టపై కంపచెట్లను తొలగించి వ్యాయామం చేసే వారికి ఇబ్బందులు లేకుండా చూస్తామని కోదాడ మున్సిపల్ కమిషనర్ రమాదేవి తెలిపారు. చెరువు కట్టపై కంపచెట్లు మొలిచి ఇబ్బందిగా మారడంతో ఈదుల కృష్ణయ్య, రామినేని శ్రీనివాసరావు అనే వ్యక్తులు గురువారం కమిషనర్ రమాదేవి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆమె చెరువు కట్టను పరిశీలించి మాట్లాడారు. వీలైనంత తొందరగా సిబ్బందితో కట్టపై ఉన్న కంపచెట్లను తొలగిస్తామని తెలిపారు.

కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధర పొందాలి

● అదనపు కలెక్టర్ రాంబాబు

కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ రాంబాబు

చివ్వెంల, ఏప్రిల్ 10: కొనుగోలు కేంద్రాలకు రైతులు నాణ్యమైన ఆరబెట్టిన ధాన్యం తీసుకొచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని అదనపు కలెక్టర్ రాంబాబు సూచించారు. మండల పరిధిలోని పిల్లలజెగ్గు తండాలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ఆయన సందర్శించి మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై అధికారి రాజేశ్వర్, కొనుగోలు కేంద్రం ఇన్‌చార్జి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి : డీడబ్ల్యూఓ

అవగాహన కల్పిస్తున్న డీడబ్ల్యూఓ నర్సింహారావు

సూర్యాపేట టౌన్, ఏప్రిల్ 10: గర్భిణులు, బాలింతలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, తప్పకుండా పౌష్టికాహారం తీసుకోవాలని డీడబ్ల్యూఓ నరసింహారావు, సీడీపీఓ సుబ్బలక్ష్మి అన్నారు. పోషణ పక్వాడ మాసం సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలోని ఏరియా హాస్పిటల్ సెక్టార్ అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులు, బాలింతలకు రక్తహీనతపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో వారు పాల్గొని మాట్లాడారు. గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు రక్తహీనత లేకుండా చూసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఏసీడీపీఓ రూప, డీసీ కృష్ణయ్య, సూపర్‌వైజర్ ఉపేంద్ర, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

అకాల వర్షానికి తడిసిన ధాన్యం

వర్ధమానుకోట కొనుగోలు కేంద్రంలో తడిసిన ధాన్యం

నాగారం, ఏప్రిల్ 10: మండలంలో గురువారం సాయంత్రం అకాల వర్షం కురిసింది. మండల పరిధిలో 7 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఉండగా వర్ధమానుకోట, నాగారం బంగ్లా కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఆరబోసుకున్న ధాన్యం తడిసి ముద్దయింది. ఆరుకాలం కష్టపడి పండించిన ధాన్యం అకాల వర్షానికి తడవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి ఆదుకోవాలని కోరుతున్నారు. సుమారు 50 మంది రైతులకు చెందిన ధాన్యం తడిసింది.

'గ్యాస్ సిలిండర్ ధరల పెంపుతో పేదలపై భారం'

చింతలపాలెంలో నిరసన తెలుపుతున్న సీపీఐ నాయకులు

చింతలపాలెం, ఏప్రిల్ 10: పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను తక్షణమే తగ్గించాలని రాష్ట్ర మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఉస్తేల సృజన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్యాస్ ధరల పెంపుపై మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద సీపీఐ ఆధ్వర్యంలో గురువారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సృజన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇష్టానుసారంగా ధరలను పెంచడంతో పేదలపై పెనుభారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ధరలు తగ్గించాలని అన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నారాయణరెడ్డి, నాయకులు రవి, అంకరాజు, వీరబాబు, కొండలు, శివ, రాకేశ్, నాగిరెడ్డి పాల్గొన్నారు.

సూర్యాపేట టౌన్: గ్యాస్ ధరల పెంపుపై సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద నిరసన తెలిపారు. ఆ పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్, పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక తదితరులు పాల్గొన్నారు.

దొంగల ముఠా అరెస్ట్

చివ్వెంల పోలీస్ స్టేషన్‌లో వివరాలు వెల్లడిస్తున్న సీఐ రాజశేఖర్

చివ్వెంల, ఏప్రిల్ 10: జాతరలు, రద్దీగా ఉండే బస్టాండ్లను లక్ష్యంగా చేసుకొని సెల్‌ఫోన్ల దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు చివ్వెంల పోలీస్ స్టేషన్‌లో సీఐ రాజశేఖర